## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ గౌతమ్

తల్లాడ, నవంబర్ 6: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ అన్నారు. తల్లాడ సొసైటీలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ జిల్లాలో 230 కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు కు ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌నాయక్, డీసీవో విజయ్‌కుమార్, డీఎం గంటా శ్రీలత, డీఆర్‌డీఏ పీడీ విజయచం దన, జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల, సివిల్‌సప్లై ఏఎం నరసింహారావు, వ్యవసాయాధికారి ఎం.డీ.తాజుద్దీన్, సివిల్‌సప్లై డీటీ రామచంద్రరావు, కిరణ్, నాగబాబు పాల్గొన్నారు.

కల్లూరు, నవంబర్ 6 : కల్లూరు మార్కెట్ కమిటీ ఆవరణలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ విద్యాచందన, తహసీల్దార్ సాంబశివుడు, ఎంపీడీవో రవికుమార్, మండల వ్యవసాయశాఖ అధికారిణి రూప, ఐకేపీ ఏపీఎం వెంకటరామా రావు, సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాల్గోరోజు ఒక నామినేషన్ దాఖలు

సత్తుపల్లి, నవంబర్ 6 : నామినేషన్ల ప్రక్రియలో భాగంగా సోమవారం ఒక నామినేషన్ దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక చక్రవర్తి తెలిపారు. కామేపల్లి వాసి చిప్పలపల్లి వీరయ్య(యూసీసీఆర్ఐ(ఎంఎల్)) నుంచి సోమవారం నామి నేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు సత్తుపల్లి నియో జకవర్గంలో రెండు నామినేషన్లు దాఖలైనట్లు ఆయన తెలిపారు.

## గంజాయి పట్టివేత



కేసు వివరాలు తెలుపుతున్న ఎక్సైజ్ సీఐ, సిబ్బంది

సత్తుపల్లి రూరల్, నవంబర్ 6 : సాధారణ తనిఖీల్లో భాగంగా ఎక్సైజ్ సీఐ రాజశేఖరరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహిస్తుం డగా పెనుబల్లి మండల బస్టాండ్‌లో ఓ వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించాడు. అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద 5.7 కిలోల గంజాయి దొరికినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్‌రావు తెలిపారు. సోమవారం సత్తుపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో ఆయన విలేకరు లతో మాట్లాడారు. ఏపీలోని మోతుగూడెం నుంచి నెల్లూరుకు తరలించేందుకు నెల్లూరుకు చెందిన నందనవనం నితిన్ తేజ వీఎం.బంజరు బస్టాండ్‌లో దిగాడు. బస్సు కోసం ఎదురుచూ స్తున్న క్రమంలో తనిఖీలు చేపట్టగా అతని వద్ద రూ.1.42 లక్షల విలువైన గంజాయి లభ్యమైంది. దీంతో గంజాయిని స్వాధీనం చేసుకుని అతన్ని అదుపులోకి తీసుకుని కేసునమోదు చేశామని, నిందితుడిని కోర్టుకు అప్పగించనున్నట్లు సీఐ తెలిపారు. సమావే శంలో ఎక్సైజ్ ఎస్సైలు వెంకటేశ్, రాజు, సిబ్బంది విల్సన్, శ్రీని వాస్, వీరబాబు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## 9న అండర్-13 జిల్లా స్థాయి చెస్ పోటీలు

సత్తుపల్లి, నవంబర్ 6 : ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ వికింగ్స్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 9న బి.గంగారం లోని సాయిస్ఫూర్తి డీఏవీ స్కూల్ ప్రాంగణంలో అండర్-13 జిల్లా స్థాయి ఓపెన్ చెస్ పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వనమా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ఎస్‌కె.రఫీ సోమవారం తెలిపారు. విజేతలు హైదరాబాద్‌లో ఈ నెల 10 నుంచి 12వ తేదీ రెండు రోజుల పాటు నిర్వహించే రాష్ట్రస్థాయి అండర్-13 ఓపెన్ చెస్ పోటీల్లో జిల్లా తరఫున ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు 8978171448ను సంప్రదించాలని టోర్నమెంట్ డైరెక్టర్ కిరణ్‌కుమార్ తెలిపారు.

# ప్రజల ఆశీర్వాదమే నాకు శ్రీరామరక్ష








తల్లాడ : ప్రచారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, హారతి ఇచ్చి ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న మహిళలు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తల ప్రచారం

- **మీరే నా బలం.. నా బలగం**
- **ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే సండ్ర**

తల్లాడ, నవంబర్ 6: ఎన్నికలప్పుడు వచ్చి కనబడే వ్యక్తిని నేను కాదని, నిత్యం మీ మధ్యనే తిరుగుతూ అనేక అభివృద్ధి పనులు చేసి చూపించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. సోమవారం రాత్రి మల్లారం గ్రామంలో ఇంటిం టికి తిరుగుతూ ప్రజలను ఓట్లు అభ్యర్థించి మాట్లాడారు. నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదమే నాకు శ్రీరామరక్ష అని, మీ ఇంటి బిడ్డగా ఒక కుటుంబసభ్యుడిగా తనను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దొడ్డా శ్రీనివాసరావు, దుగ్గిదేవర సామ్రాజ్యం, దుగ్గిదేవర వెంకట్‌లాల్, దూపాటి భద్రరాజు, రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, దగ్గుల శ్రీనివాసరెడ్డి, బద్ధం కోటిరెడ్డి, జొన్నలగడ్డ కిరణ్‌బాబు, కటికల నరసింహారావు, రేగళ్ల సత్యం, తుటారి వెంకటి, మేడి పెద్దబ్బాయి, నల్గొండ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

**బాధిత కుటుంబాలకు సండ్ర పరామర్శ :** మల్లారం గ్రామంలో పలువురు బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆదివారం రాత్రి పరామర్శించారు.

పెనుబల్లి, నవంబర్ 6: వీ.ఎం.బంజరలో బాధిత కుటుం బాన్ని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సోమవారం పరామ ర్శించారు. ఆయన వెంట నాయకులు కనగాల వెంకట్రావు, చెక్కిలాల మోహన్‌రావు, భూక్యా ప్రసాద్, ముత్తుం సత్యం, తాళ్లూరి శేఖర్‌రావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ, నవంబర్6: తల్లాడ మేజర్ గ్రామపంచాయతీలో బీఆర్‌ఎస్ నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. కారు గుర్తుపై ఓటు వేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట ర్లను కోరారు. నాయకులు జీ.వీ.ఆర్, దూపాటి నరేశ్‌రాజు, బొడ్డు వెంకటేశ్వరరావు, గుండ్ల వెంకటి, తేళ్లూరి రఘు, గుడి బండ్ల మహేశ్, శివ, సత్యం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### సండ్ర గెలుపు సత్తుపల్లి అభివృద్ధికి మలుపు

సత్తుపల్లి టౌన్, నవంబర్ 6 : జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో బీఆర్ ఎస్ కార్యకర్తలు సోమవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. పట్టణ పరిధిలో 23 వార్డుల్లో ఒక్క మట్టి రోడ్డు కూడా లేదంటే అది బీఆర్‌ఎస్ పార్టీ చేసిన అభివృద్ధే అని పేర్కొన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటువేసి బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్యను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు మల్లూరు అంకమరాజు, అమరవరపు కృష్ణారావు, విజయనిర్మల, గజ్జల శ్రీనివాసరావు, మరికంటి రాము, కొవ్వూరి వెంకటేశ్వరరావు, పంతంగి సాంబ తదితరులు పాల్గొన్నారు.

పెనుబల్లి, నవంబర్ 6: బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీ రయ్య గెలుపునకు బంజారా సోదరులు సూరయ్య బంజర తండాలో సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు భూక్యా ప్రసాద్, తేజావత్ తావునాయక్, ధర్మా వత్ మంగునాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

వేంసూరు, నవంబర్ 6: లింగపాలెం గ్రామంలో బీఆర్‌ఎస్ పార్టీ మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకుపోవడానికి సోమవారం గడపగడపకు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. బీఆర్ ఎస్ నాయకులు ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుపై ఓటు వేసి సండ్ర వెంకటవీరయ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర మంగళవారం మండ లంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని తెలిపారు.



పెనుబల్లి : సూరయ్యబంజర తండాలో ప్రచారం





సత్తుపల్లి టౌన్ : మ్యానిఫెస్టో కరపత్రాలు పంచుతూ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, వేంసూరు : లింగపాలెంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# సమన్వయంతో పనిచేయాలి : కలెక్టర్

సత్తుపల్లి, నవంబర్ 6 : తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జర గనున్న ఎన్నికల నిర్వహణకు సరిహద్దు రాష్ట్రాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ వీపీ.గౌతమ్ అన్నారు. సత్తుపల్లి మున్సిపల్ కార్యాలయంలో భద్రాద్రి కొత్తగూడెం, ఏపీ రాష్ట్ర ఎన్టీఆర్, ఏలూరు జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల అధికారులతో సోమవారం నిర్వహించిన సమావే శంలో మాట్లాడారు. జిల్లాలోని సత్తుపల్లి నియోజకవర్గం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా, సత్తుపల్లి, మధిర, పాలేరు నియోజకవర్గాలు ఎన్టీఆర్ జిల్లాతో సరిహద్దు కలిగి ఉన్నాయ న్నారు. సరిహద్దు మండలాలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్ మాట్లాడుతూ అంత రాష్ట్ర జిల్లాల సమన్వయం కోసం ఎన్నికల్లో డబ్బు, మద్యం నియంత్రణకు చర్యలకై ఈ సమావేశం ఏర్పాటు చేశామ న్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అల మాట్లాడుతూ భద్రాద్రి జిల్లాకు ఏపీలోని ఏలూరు, ఏఎస్‌ఆర్, చత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాల సరిహద్దులు ఉన్నాయని, మద్యం రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలన్నారు. భద్రాద్రి జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ చెక్‌పోస్టుల్లో తని ఖీల డాటా ఎన్నికల సంఘం పర్యవేక్షిస్తున్నదని, తనిఖీలు సీరి యస్‌గా చేపట్టాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు, డీసీపీ అజిత మాట్లాడుతూ సరిహద్దు జిల్లాల సహకారానికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ఏలూరు జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి, ఖమ్మం జిల్లా అదనపు కలె క్టర్ మధుసూదన్‌నాయక్, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, ఖమ్మం, భద్రాద్రి కొత్త గూడెం, ఎన్టీఆర్, ఏలూరు, ఏఎస్ఆర్ జిల్లాల రెవెన్యూ, పోలీసు, ఎక్సైజ్, బ్యాంకింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

సత్తుపల్లి రూరల్, నవంబర్ 6 : స్వేచ్ఛగా..న్యాయబద్ధంగా ప్రతిఒక్కరూ తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపీ గౌతమ్ అన్నారు. స్వీప్ కార్య క్రమంలో భాగంగా సోమవారం జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో విద్యార్థులకు కలెక్టర్ గౌతమ్ ఓటుహక్కుపై చైతన్యం కల్పించి మాట్లాడారు. ఓటు అనేది భారత రాజ్యాంగం కల్పిం చిన హక్కు అని, ఓటు విలువైన ఆయుధమని, విలువైన ఓటును ప్రలోభాలకు గురై అమ్ముకోవద్దన్నారు. ఎన్నికల్లో ధన ప్రలోభాలు ఏమైనా దృష్టికి వస్తే సీ విజిల్ యాప్ ద్వారా అధికారుల దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో శిక్షణా సహాయ కలెక్టర్ మయాంగ్ సింగ్, స్వీప్ జిల్లా నోడల్ అధి కారి శ్రీరామ్, కళాశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, ఆర్డీవో అశోకచక్రవర్తి, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్, హాజరైన వివిధ శాఖల అధికారులు, సిబ్బంది